క్లుప్తంగా

ఎంపీడీవో ఉద్యోగ విరమణ

కృత్తివెన్ను: స్థానిక మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా పనిచేస్తూ ఉద్యోగ విరమణ చేస్తున్న పిచ్చిబాబును శుక్రవారం రాత్రి తోటి ఉద్యోగులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ప్రభుత్వ సర్వీసులో 43 సంవత్సరాలు సుదీర్ఘకాలం పనిచేయటం ఆనందంగా ఉందన్నారు. అనంతరం ఎంపీడీవో దంపతులను దుశ్శాలువా, పూలమాలలతో ఉద్యోగులు, అభిమానులు, బంధువులు ఘనంగా సన్మానించారు.

స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలి

గూడూరు: రానున్న సార్వత్రిక ఎన్నికలలో ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవడానికి పోలీసు శాఖ పరంగా పటిష్ట భద్రత కల్పిస్తామని గూడూరు ఎస్ఐ ఐ.వీర్రాజు అన్నారు. శనివారం గూడూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని పోసినవారిపాలెం, పిండివారిపాలెం, ముక్కొల్లు గ్రామాల్లో కేంద్ర సాయుధ బలగాలు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించాయి. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ప్రజల్లో భయాందోళనలు ఉంటే వాటిని పోగొట్టి రాజ్యాంగ బద్ధంగా సంక్రమించిన ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవడమే లక్ష్యంగా పోలీసు కవాతు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. నిష్పక్షపాత, పారదర్శకమైన ఎన్నికలే లక్ష్యంగా ప్రశాంత వాతావరణం కల్పించడమే పోలీసుల ధ్యేయమన్నారు.

ఒక్కరోజే రూ.26 లక్షల పన్ను వసూలు

మచిలీపట్నంటౌన్: నగరపాలక సంస్థ పరిధిలో ఆస్తి, ఖాళీ స్థలాల పన్నులపై రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన వడ్డీ రాయితీ గడువు దగ్గర పడటంతో పన్ను చెల్లించేందుకు నగర ప్రజలు కార్యాలయం వద్ద బారులు తీరుతున్నారు. వడ్డీ మాఫీ అవకాశం వినియోగించుకునేందుకు ఒక్క రోజే గడువు ఉండటంతో పన్ను చెల్లింపుదారులు శనివారం నగర పాలక సంస్థ కార్యాలయానికి వచ్చి బకాయిలను చెల్లిస్తున్నారు. శనివారం ఒక్క రోజే రూ.26 లక్షల మేర పన్నులు చెల్లించారు. పన్ను రాయితీ ఇచ్చిన అనంతరం ఇప్పటి వరకు రూ.2.11 కోట్లు వసూలైంది. ఇంకా ఒక్క రోజే గడువు ఉండటంతో ఆదివారమైనా కార్యాలయం వద్ద, ఆన్‌లైన్‌లో పన్నులు చెల్లించవచ్చని కమిషనర్ సీహెచ్‌వీవీఎస్ బాపిరాజు తెలిపారు.

ఆలయంలో వైభవంగా విగ్రహాల ప్రతిష్ఠ



పెడన: మండల పరిధిలోని కాకర్లమూడి పంచాయతీ కాకర్లమూడి పాలెం గ్రామంలో నూతనంగా నిర్మించిన కోదండ రామస్వామి ఆలయ ప్రతిష్ఠా కార్యక్రమం శనివారంతో ముగిసింది. గత మూడు రోజులుగా ప్రత్యేక పూజాది కార్యక్రమాలు పూర్తి చేసుకుని శనివారం ఉదయం ఆలయంలో స్వామివార్ల విగ్రహాలను ప్రతిష్ఠింపజేశారు. పరిసర ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. మధ్యాహ్నం భారీ అన్న సమారాధన నిర్వహించడంతో భక్తులు స్వామి వారి తీర్థప్రసాదాలను స్వీకరించారు. పెడన నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ అభ్యర్థి ఉప్పాల రమేష్ (రాము) ప్రతిష్ఠ మహోత్సవానికి హాజరై స్వామివార్లను దర్శించుకున్నారు. అనంతరం స్థానిక గ్రామ నాయకులను, పెద్దలను మర్యాదపూర్వకంగా కలిసి ఆలయ నిర్మాణం గురించి అడిగి తెలుసుకుని సంతోషం వ్యక్తం చేశారు. పెడన ఎంపీపీ రాజులపాటి వాణి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ కొండవీటి నాగబాబు, పార్టీ నాయకులు గరికపాటి వెంకటరామానాయుడు, రాజులపాటి అచ్యుతరావు, స్థానిక నాయకులు, గ్రామ పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఘనంగా స్కూలు వార్షికోత్సవం

పెడన: మండల పరిధిలోని గొడపాలెం జింజేరు గ్రామం మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో శనివారం పాఠశాల వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన పలు సంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. హెచ్ఎం శ్రీలక్ష్మి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులతో కలిసి ఉపాధ్యాయలు తొలుత సరస్వతీ పూజలు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా గ్రామ సర్పంచి వేముల సత్యనారాయణ, అంగన్‌వాడీ కార్యకర్త విఠలేశ్వరి, మన ఊరు–మన అభివృద్ధి కమిటీ ప్రతినిధులు విద్యార్థులకు బహుమతులను అందజేశారు.

కుల ఉన్మాది చంద్రబాబు

అవనిగడ్డ: గతంలో ఎస్సీల్లో పుట్టాలని ఎవరు కోరుకుంటారని హేళన చేసిన చంద్రబాబు టిప్పర్ డ్రైవర్‌కు ఎమ్మెల్యే సీటా అని పేర్కొన్న చంద్రబాబు మరోసారి కుల ఉన్మాదం చాటుకున్నారని వైఎస్సార్ సీపీ ఎస్సీసెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నలుకుర్తి రమేష్ విమర్శించారు. ఎస్సీ మాదిగ కులానికి చెందిన సామాన్య కుటుంబం నుంచి వచ్చిన వీరాంజనేయులును అనంతపురం జిల్లా సింగనమల నియోజకవర్గం వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రకటిస్తే చంద్రబాబు టిప్పర్ డ్రైవర్‌కు ఎమ్మెల్యే సీటా అంటూ హేళనగా మాట్లాడటం ఆయన కుల దురహంకారానికి అద్దం పడుతుందన్నారు. విద్యావంతుడైన వీరాంజనేయులు పట్ల అవహేళనగా మాట్లాడిన చంద్రబాబుని దళితులు, పేదలు శంకరగిరి మాన్యాలకు పంపేరోజు దగ్గరలోనే ఉందన్నారు.

పేదల సంక్షేమానికి జగనన్న కృషి



కప్తానుపాలెంలో ఓట్లు అభ్యర్థిస్తున్న ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు డాక్టర్ చంద్రశేఖరరావు, రమేష్‌బాబు



వెంకటనారాయణపురంలో మహిళకు కరపత్రం అందజేస్తున్న నియోజకవర్గ ఇన్‌చార్జి హారికారాము

- అభివృద్ధి, సంక్షేమం అందించే జగనన్నను దీవించండి
- ఇంటింటాఎన్నికల ప్రచారంలో వైఎస్సార్ సీపీ అభ్యర్థులు

కాసానగర్(మోపిదేవి): రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు యథావిధిగా కొనసాగింపునకు మరోసారి జగనన్నను దీవించాలని అవనిగడ్డ ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి సింహాద్రి రమేష్‌బాబు కోరారు. మండల పరిధిలోని పెదప్రోలు పంచాయతీ శివారు కాప్తానుపాలెం, కాసానగర్ ఎస్టీ కాలనీలో ఎమ్మెల్యే సింహాద్రి ఆయన తనయుడు సింహాద్రి వికాస్‌బాబుతో కలసి తొలిసారిగా ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఇంటింటికీ తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు. వృద్ధులు, వికలాంగులతో పాటు చిన్నారుల భవిష్యత్‌కు జగనన్న ఎన్నో పథకాలు ప్రవేశపెట్టారని గుర్తుచేశారు. అవనిగడ్డ నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా తనకు (రమేష్‌బాబు), మచిలీపట్నం ఎంపీగా డాక్టర్ సింహాద్రి చంద్రశేఖరరావుకు రెండు ఓట్లు వేసి మంచి మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఎంతమంది ఏకమైనా ప్రజల దీవెనలతో మరోసారి వైఎస్సార్ సీపీ జెండా ఎగురవేయడం ఖాయమన్నారు.
మచిలీపట్నం ఎంపీ అభ్యర్థి డాక్టర్ సింహాద్రి చంద్రశేఖరరావు మాట్లాడుతూ పార్లమెంట్ పరిధిలో ఏ ప్రాంతానికి వెళ్లినా అపూర్వ స్వాగతం లభిస్తోందని, మరోసారి జగనన్న విజయం సాధించడం ఖాయమన్నారు. ఎంపీగా తనను, అవనిగడ్డ నియోజకవర్గ ఎమ్మెల్యేగా సింహాద్రి రమేష్‌బాబుకు రెండు ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. తొలుత స్థానిక బాల సుబ్రహ్మణ్యేశ్వరస్వామివారిని దర్శించుకుని ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. మహిళలు హారతులు పట్టి స్వాగతం పలికారు. సింహాద్రివికాస్‌బాబు, మండల పార్టీ కన్వీనర్ గరికిపాటి వెంకటేశ్వరావు, గ్రామ పార్టీ కన్వీనర్ జన్యావుల రామమోహనరావు, ఏఎంసీ డైరెక్టర్ ఆర్.పరమేశ్వరి, పీఏసీఎస్ చైర్ పర్సన్‌లు ఆది రాంబాబు, రావి రామ్ ప్రసాద్, రెడ్రౌతు వెంకట రమణ, అరజా లక్ష్మీతులసి, తుటారం కృష్ణ, కోసూరు కోటేశ్వరావు, ఎస్సీ సెల్ మండల కన్వీనర్ బోడాబత్తిన పూర్ణచంద్రరావు, మేళ్లమర్తిలంక గ్రామ సర్పంచ్ కొలసాని వెంకట కృష్ణ, సచివాలయ మండల కన్వీనర్ కోసూరు శివనాగమల్లేశ్వరావు, లింగం జగదీష్‌కుమార్, గండు దుర్గారావు, కారుమూరి తాతయ్య, ఆకుల వెంకట్రామయ్య, అరజా వెంకట సుబ్బారావు, పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.
బంటుమిల్లి: వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు తీసుకున్న తర్వాత ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు పార్టీలు, పైరవీలు లేకుండా అర్హతే కొలమానంగా సంక్షేమ ఫలాలు అందించేందుకు కృషి చేశారని ఉమ్మడి కృష్ణా జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఉప్పాల హారిక అన్నారు. మండల పరిధిలోని మల్లంపూడి, వెంకటనారాయణపురం గ్రామాల్లో శనివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రజాదీవెన కార్యక్రమంలో పెడన నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి, ఎమ్మెల్యే అభ్యర్థి ఉప్పాల రమేష్ (రాము)తో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామాల్లో ఇంటింటికీ తిరిగిన వీరిద్దరు జగనన్న అందించిన సంక్షేమ ఫలాల కరపత్రాలు అందజేస్తూ ఫ్యాను గుర్తుపై ఓట్లు వేయాలని అభ్యర్థించారు. టీడీపీ పాలనలో జన్మభూమి కమిటీలు సిఫార్సు చేసిన వారికే ప్రభుత్వ పింఛన్లు, పథకాలు అరకొరగా అందాయని, వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత వలంటీర్ల సాయంతో అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు ఇంటి ముందుకు వచ్చాయని ఆమె పేర్కొన్నారు. నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి రాము మాట్లాడుతూ దాదాపు 40 సంవత్సరాలుగా రాజకీయాల్లో ఉంటూ నియోజకవర్గ ప్రజల కష్టాలను తన వ్యక్తిగత కష్టాలుగా భావించి సాయం అందించిన ఉప్పాల రాంప్రసాదు కుమారుడిగా మీ ముందుకు వచ్చానని తండ్రి అడుగుజాడల్లో నడిచి ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందిస్తానని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి జగనన్న నమ్మి నాకు బాధ్యత అప్పగించినందుకు అవినీతి, అవకతవకలు లేకుండా ప్రజా సేవ చేసుకునే భాగ్యం కలిగించేందుకు ఫ్యాను గుర్తుపై ఓటు వేసి తనను గెలిపించాలని చేతులు జోడించి గ్రామస్తులను ఓట్లు అభ్యర్థించారు. గ్రామంలో దీర్ఘకాలంగా ఉన్న తాగునీటి సమస్య పరిష్కారానికి నిధులు మంజూరు చేసి పనులు మొదలు పెట్టడంతో గ్రామస్తుల నుంచి విశేష స్పందన లభించింది. ఎంపీపీ వి.చినబాబు, వైస్ ఎంపీపీ ఓ.చిన్నారిబాబు, అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టరు తిరుమాని శ్రీనివాసరావు, ఏఎంసీ వైస్ చైర్మన్ పి.బాబూరావు, ఎంపీటీసీ కొక్కిలిగడ్డ కనకదుర్గ, మండల పార్టీ అధ్యక్షుడు ఎస్.మహేష్, పార్టీ నాయకులు ఎం.రాజబాబు, జి.వి.రత్నకుమారి, సీహెచ్.రాధాకృష్ణ, బి.గాంధి, ఎం.నాంచారమ్మ, కె. నాగేశ్వరరావు, జల్లా కనకరాజు, జల్లా రాముడు, అచ్చిరెడ్డి పలు గ్రామాల నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అంతకు ముందు బంటుమిల్లి లక్ష్మీపురం సెంటర్లో ఏర్పాటు చేయనున్న ఎన్నికల పార్టీ కార్యాలయ నిర్మాణానికి హారికరాములు భూమిపూజ చేశారు.

ఎడ్లబండ్లపై ఇసుక తరలించినా చర్యలు



నిమ్మగడ్డ రేవు పరిశీలిస్తున్న ఆర్డీవో వాణి

నిమ్మగడ్డ(చల్లపల్లి): కృష్ణానది నుంచి ఇసుక, బుసుక ఎడ్లబళ్లతో తరలించినా చట్టరీత్యా శిక్షార్హమేనని మచిలీపట్నం ఆర్డీవో ఎం.వాణి స్పష్టం చేశారు. శనివారం పురిటిగడ్డ శివారు నిమ్మగడ్డ వద్ద కృష్ణానది రేవును ఆర్డీవో ఆకస్మిక తనిఖీ చేశారు. అనుమతి లేకుండా ఇసుక, బుసక, మట్టి అక్రమ రవాణ చేస్తే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఇసుక, బుసక, మట్టి అక్రమ రవాణ అరికట్టేందుకు ఆయా గ్రామాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గ్రామ, మండల స్థాయి బృందాలు అక్రమ రవాణ అరికట్టాలని ఆదేశించారు. ఇక నుంచి ఆకస్మిక తనిఖీలు కొన సాగుతాయని తెలిపారు.
బంటుమిల్లి: మండలంలో అక్రమ మట్టి తవ్వకాలను నియంత్రించేందుకు మండల, గ్రామ కమిటీలను ఏర్పాటు చేసినట్లు తహసీల్దార్ వై.రవికుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలో మట్టి తోలకాలు నిలుపుదల చేయాలన్నారు.
కోడూరు: మండలంలో అనుమతులు లేకుండా అక్రమ తవ్వకాలు జరగకుండా ఉండేలా మండల, గ్రామస్థాయి నిరోధక కమిటీలు ఏర్పాటు చేసినట్లు తహసీల్దార్ ఆర్.శ్రీనివాసరావు శనివారం తెలిపారు. మండల కమిటీలో తహసీల్దార్, ఎంపీడీఓ, ఎస్‌హెచ్, ఆర్ఐ, మండల సర్వేయర్ సభ్యులు ఉంటారు. గ్రామ స్థాయిలో వీఆర్వో, సచివాలయ కార్యదర్శి, గ్రామ సర్వేయర్, ఓ పోలీస్ కానిస్టేబుల్ సభ్యులు ఉంటారని తహసీల్దార్ చెప్పారు.
ఘంటసాల: మండలంలో ఇసుక, మట్టి తరలిస్తే చర్యలు తప్పవని తహసీల్దార్ ఎస్.బి.విజయలక్ష్మి తెలిపారు. శనివారం మాట్లాడుతూ మండల కమిటీలో తహసీల్దార్, ఎంపీడీవో, ఎస్ఐ, మండల సర్వేయర్ ఉండగా, గ్రామ కమిటీలో వీఆర్వో, పంచాయతీ కార్యదర్శి, గ్రామ సర్వేయర్, పోలీసు కానిస్టేబుల్ ఉంటారని చెప్పారు. ఆయా టీమ్ సభ్యులు 24 గంటలు అందుబాటు ఉండాలన్నారు.
గూడూరు: బుసక అక్రమ రవాణ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తహసీల్దారు ఎస్.ఎస్. శాంతి స్పష్టం చేశారు. శనివారం స్థానిక తహసీల్దారు కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ మైనింగ్ శాఖ నుంచి అనుమతులు పొందిన వారు మాత్రమే బుసక, మట్టి రవాణా చేయడానికి అవకాశం ఉంటుందన్నారు. పొలాల్లోని మట్టిని సొంత అవసరాలకు, మెరక పనులకు వినియోగించాల్సి వస్తే అనుమతి తీసుకోవాల్సి ఉంటుందన్నారు.
మోపిదేవి: మండలంలో అనుమతులు లేకుండా ఇసుక, మట్టి తవ్వకాలు చేస్తే కఠిన చర్యలు తప్పవని తహసీల్దార్ శ్రీ విద్య శనివారం హెచ్చరించారు. మండల, గ్రామ స్థాయిలో ఏర్పాటు చేసిన టీములు 24 గంటలు పర్యవేక్షణ జరుపుతారని తెలిపారు. మండలస్థాయి టీములో తహసీల్దార్, ఎంపీడీఓ, స్టేషన్ హౌస్ ఆఫీసర్, మండల సర్వేయర్ ఉంటారని, గ్రామ కమిటీ కూడా ఉంటుందన్నారు.

ఎన్నికల విధుల్లో అప్రమత్తంగా ఉండాలి

పెడన: ఎన్నికల విధుల్లో అప్రమత్తంగా, బాధ్యతగా ఉండాలని పెడన ఎన్నికల అధికారి పి.వెంకటరమణ అన్నారు. శనివారం మండలంలోని శ్రీవాసవి ఇంజినీరింగ్ కళాశాలలో పీవోలు, ఏపీవోలకు ఒక రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. పెడన నియోజకవర్గంలోని పీవోలు, ఏపీవోలు 595 మంది హాజరయ్యారు. వీరికి పోలింగ్ నిర్వహణ, ఎన్నికల సామగ్రి స్వీకరణ, అప్పగింత, ఆ తరువాత పోలింగ్ కేంద్రంలో నిర్వహించే బాధ్యతలు, ఛాలెంజింగ్ ఓటు తదితర వాటిపై అవగాహన కల్పించారు. ఆయా శిక్షణ తరగతులను పెడన ఆర్వో వెంకటరమణతో పాటు, ఈఆర్వో పి.రాంబాబులు పరిశీలించారు.

టిడ్కో గృహాల్లో వసతుల పరిశీలన



మచిలీపట్నంటౌన్: నగరంలోని గో సంఘం వద్ద నిర్మించిన జీ+3 టిడ్కో గృహాల వద్ద వసతులను కమిషనర్ సీహెచ్‌వీవీఎస్ బాపిరాజు శనివారం పరిశీలన జరిపారు. గృహాల వద్ద నివాసం ఉంటున్న వారితో వసతులపై చర్చించారు. ప్రస్తుతం 50 కుటుంబాల వారే నివాసం ఉండటంతో తాగునీరు పూర్తిస్థాయి అందుతోందని వారు కమిషనర్‌కు వివరించారు. గృహ సముదాయాల వద్ద విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని, పారిశుద్ధ్య పనులు చేయించాలని కమిషనర్‌ను కోరారు. ఈ పర్యటనలో కమిషనర్‌తో పాటు మునిసిపల్ డీఈ సతీష్‌చంద్ర, ఏఈ సాయిప్రసాద్ తదితర అధికారులు ఉన్నారు.

అక్రమంగా మద్యం తరలిస్తున్న మహిళ అరెస్ట్

నాగాయలంక: మండలంలోని భావదేవరపల్లి గ్రామానికి అక్రమంగా మద్యం తరలిస్తున్న మహిళ గుల్వాబత్తిన కోటేశ్వరమ్మను అరెస్ట్ చేసి ఆమె నుంచి ఆరు క్వార్టర్‌ల మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకున్నామని స్థానిక ఎస్.ఐ ఎం.సుబ్రహ్మణ్యం శనివారం తెలిపారు. నాగాయలంక నుంచి మద్యం బాటిళ్లను తరలిస్తున్న ఈ మహిళను గ్రామంలో సిబ్బందితో కలసి ఎస్ఐ తనిఖీలు చేస్తూ పట్టుకున్నామన్నారు. మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకుని స్టేషన్‌కు తీసుకువచ్చి కేసు నమోదు చేశామని ఎస్ఐ చెప్పారు.

ఎన్నికల సిబ్బందికి ప్రత్యేక శిక్షణ

అవనిగడ్డ: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నియోజకవర్గంలోని ఆరు మండలాలకు చెందిన ఎన్నికల సిబ్బందికి శనివారం ఒకరోజు శిక్షణ ఇచ్చారు. నియోజకవర్గంలో మొత్తం 604 మంది పోలింగ్ అధికారులు, అసిస్టెంట్ పోలింగ్ అధికారులు ఉండగా ఉదయం ఘంటసాల, చల్లపల్లి, మోపిదేవి మండలాలకు, సాయంత్రం అవనిగడ్డ, కోడూరు, నాగాయలంక మండలాలకు చెందిన పోలింగ్ సిబ్బందికి ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. పోలింగ్ సమయంలో అనుసరించాల్సిన విధానం, చేపట్టాల్సిన చర్యలను వివరించారు. అనంతరం సిబ్బందికి మెటీరియల్ అందించారు. ఈ కార్యక్రమాన్ని రిటర్నింగ్ అధికారి జి.బాలసుబ్రహ్మణ్యం, తహసీల్దార్ కె.నాగమల్లేశ్వరరావు పర్యవేక్షించారు.

ధ్వజస్తంభ ప్రతిష్ఠా మహోత్సవం

కృత్తివెన్ను: మండల పరిధిలోని మాట్లం గ్రామంలో కోదండరామాలయంలో శనివారం జరిగిన ధ్వజస్తంభ ప్రతిష్ఠా మహోత్సవాన్ని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఉప్పాల హారిక, పెడన నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఉప్పాల రాము పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం వద్ద ఉదయం జరిగిన ఈ పూజా కార్యక్రమాల్లో వీరు ఇరువురు శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా వారికి ఆలయ నిర్వాహకులు స్థానిక పార్టీ నాయకులు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ జీవితంలో దైవచింతన కలిగి ఉండాలన్నారు.

ఇఫ్తార్ విందులో పేర్ని కిట్టు



ఇఫ్తార్ విందులో పాల్గొన్న పేర్ని కిట్టు

మచిలీపట్నంటౌన్: నగరంలోని రాజుపేట మదీనా మర్కస్ మసీదులో శనివారం రాత్రి జరిగిన ఇఫ్తార్ విందులో వైఎస్సార్ సీపీ నియోజకవర్గ సమన్వయకర్త పేర్ని కృష్ణమూర్తి (కిట్టు) పాల్గొన్నారు. రంజాన్ ఉపవాస దీక్షలో ఉన్న ముస్లింలు దీక్ష విరమణ సందర్భంగా ఇఫ్తార్ విందు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ముస్లింలతో పాటు సహపంక్తిలో కూర్చుని ఇఫ్తార్ విందును స్వీకరించారు. మునిసిపల్ మాజీ చైర్మన్ షేక్ సలార్‌దాదా, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ షేక్ అచ్చెబా, వైఎస్సార్ సీపీ మైనార్టీ విభాగం నాయకులు షేక్ మొహమ్మద్‌సాహెబ్, అన్వర్‌హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

'డయల్ యువర్ డీఎం'కు వినతుల వెల్లువ

అవనిగడ్డ: స్థానిక ఆర్టీసీ డిపోలో శనివారం నిర్వహించిన 'డయల్ యువర్ డీఎం' కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. అవనిగడ్డ డిపో డ్రైవర్లు రాష్ డ్రైవింగ్ చేస్తున్నారని, గతంలో వీరంకిలాకు మీదుగా హైదరాబాద్ నడిపిన బస్ సర్వీస్‌ని, అవనిగడ్డ–నరసాపురం బస్ సర్వీసుని పునరుద్ధరించాలని, అవనిగడ్డ నుంచి మచిలీపట్నంకు తిరిగే సర్వీసులకు సమయాన్ని తగ్గించాలని, టైమింగ్ బోర్డులను ఏర్పాటు చేయాలని, అవనిగడ్డ నుంచి గుడివాడకు రాత్రి 9 గంటలకు బస్సు సర్వీసుని ఏర్పాటు చేయాలని, అవనిగడ్డ నుంచి కోడూరుకు వెళ్లే మూడు సర్వీసులు ఒకేసారి వెళుతున్నాయని డీఎం కె.హనుమంతరావుకు ఫోన్ చేసి చెప్పారు. ఉన్నతాధికారులకు చెప్పి పరిష్కరిస్తామన్నారు.

విద్య ఉపాధి అవకాశాల కోసమే కాదు



డాక్టర్ శిష్టాను సత్కరిస్తున్న విశ్వవిద్యాలయం సిబ్బంది

కోనేరుసెంటర్: విద్య అనేది కేవలం ఉపాధి అవకాశాల కోసం మాత్రమే కాదని, మనిషి జీవించేందుకు కావలసిన విధంగా తీర్చిదిద్దుకునేందుకు దోహదపడేదని ఢిల్లీ నుంచి విచ్చేసిన ఇండియా విశ్వవిద్యాలయాల అసోసియేషన్ లెటర్ న్యూస్ ఎడిటర్ డాక్టర్ శిష్టా రమాదేవి పాణి పేర్కొన్నారు. శనివారం కృష్ణా విశ్వవిద్యాలయంలో 'భారత దేశంలో ఉన్నత విద్య' అనే అంశంపై అతిథి ఉపన్యాసం చేశారు. ఈ వ్యవస్థలో మనం ఎలాంటి ముఖ్య పాత్ర పోషిస్తున్నాము అనే విషయం ఆలోచన చేయాలన్నారు. దేశంలోని ఏభై వేల కళాశాలలు, పదకొండు వందల విశ్వవిద్యాలయాల మధ్య ఇండియా యూని వర్సిటీస్ అసోసియేషన్ వారధిగా పనిచేస్తోందని చెప్పారు. డాక్టర్ మాధురి సమన్వయకర్త గా వ్యవహరించిన ఈ కార్యక్రమంలో ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ ప్రధాన ఆచార్యులు సుందరకృష్ణ, ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విజయ కుమారి, పలువురు ఆచార్యులు, సహా ఆచార్యులు, సహాయ ఆచార్యులు పాల్గొన్నారు. తొలుత డాక్టర్ శిష్టా రమాదేవి పాణిని రిజిస్ట్రార్ ఆచార్య కె.శోభన్ బాబు సత్కరించి జ్ఞాపికను అందజేశారు.

సంక్షేమ పాలన సీఎం జగన్‌కే సాధ్యం

పేర్ని కిట్టు



గడప గడపకు సంక్షేమం కార్యక్రమంలో మాట్లాడుతున్న పేర్ని కిట్టు

మచిలీపట్నంటౌన్: రాష్ట్రంలో సంక్షేమ పాలన కొనసాగి పేదల జీవితాల్లో వెలుగులు నింపేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రిగా మళ్లీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ సమన్వయకర్త, ఎమ్మెల్యే అభ్యర్థి, పేర్ని కృష్ణమూర్తి (కిట్టు) అన్నారు. నగరంలోని 20వ డివిజన్ గిలకలదిండిలో శనివారం గడప గడపకు సంక్షేమం కార్యక్రమం నిర్వహించారు. ఆ డివిజన్ కార్పొరేటర్ చలమలశెట్టి వరప్రసాద్‌తో కలిసి పేర్ని కిట్టు ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. గత ఐదేళ్లుగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలు ఎలా అందిందీ ఆరా తీశారు. గిలకలదిండి ప్రాంతంలో మత్స్యకారులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి రానున్న రోజుల్లో ప్రభుత్వం చర్యలు తీసుకునేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో మత్స్యకారులకు ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేశారన్నారు. గిలకలదిండి ప్రాంతంలో వేటుకు వెళ్లే మత్స్యకారులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి సీఎం జగన్ పెద్ద మనసుతో ఫిషింగ్ హార్బర్‌ను మంజూరు చేసి పనులను వేగవంతంగా నిర్వహించటం జరుగుతోందన్నారు. ఫిషింగ్ హార్బర్ అందుబాటులోకి వస్తే సముద్రంలో ఆటుపోట్లు ఉన్నా వేట సజావుగా సాగి మత్స్యకారులు ఆర్థికంగా నిలదొక్కుకునే వీలు ఉంటుందన్నారు. వేటకు వెళ్లే బోట్లు మొగలో ఇసుకమేటలతో రోజుల తరబడి ఇబ్బందులు పడినా ఇకముందు ఇబ్బందులు ఉండవన్నారు. పేర్ని కిట్టు వెంట పలు డివిజన్ల కార్పొరేటర్లు, నాయకులు పాల్గొన్నారు.

అక్రమ మద్యం, డబ్బు రవాణా కట్టడికి చర్యలు

- ఆర్‌వో బాలసుబ్రహ్మణ్యం
- ఎక్సైజ్, పోలీసు అధికారులతో సమీక్ష

అవనిగడ్డ: రానున్న ఎన్నికలను పురస్కరించుకుని అక్రమ మద్యం, డబ్బు రవాణాని అరికట్టేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని రిటర్నింగ్ అధికారి (ఆర్‌వో) జి.బాలసుబ్రహ్మణ్యం అధికారులను ఆదేశించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశపు హాలులో శనివారం ఎక్సైజ్, పోలీసు అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతర్ జిల్లాల చెక్‌పోస్టుల వద్ద తనిఖీలు ముమ్మరం చేయాలన్నారు. డబ్బు, అక్రమ మద్యం దొరికితే వెంటనే తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎన్నికల ప్రధాన కార్యాలయానికి అందజేయాలన్నారు. సరైన ఆధారాలు చూపకపోతే వాటిని సీజ్ చేస్తామని, ఆధారాలు చూపిస్తే వారికి అప్పగిస్తామని చెప్పారు. అక్రమ మద్యాన్ని అరికట్టేందుకు ఎక్సైజ్ పాత్ర ఎంతో కీలకమన్నారు. గతంలో గుర్తించిన సమస్యాత్మక గ్రామాల్లో మరింత కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎన్నికలు పూర్తయ్యేవరకూ పోలీస్, ఎక్సైజ్ సిబ్బంది చాలా అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ సమావేశంలో ఏఆర్వో నాగమల్లేశ్వరరావు, ఎక్సైజ్ ఎస్సీ ఆవులయ్య, సీఐలు త్రినాథ్, దుర్గాప్రసాద్, పలువురు పోలీసులు పాల్గొన్నారు.

ప్రాచీన పోతురాజు శిల ప్రతిష్ఠ గర్వకారణం

అవనిగడ్డ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు



ప్రతిష్ఠ మహోత్సవం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు

పురిటిగడ్డ(చల్లపల్లి): మూడవ శతాబ్దంలో ఇక్ష్వాకుల పరిపాలన కాలం నాటి ప్రాచీన బౌద్ధ శిలా శాసనం 19వ శతాబ్దంలో పోతురాజు శిలగా మలచబడి నేడు నూతన శోభను సంతరించుకోవటం గర్వకారణమని అవనిగడ్డ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు అన్నారు. శనివారం పురిటిగడ్డలో పునర్ నిర్మించిన శ్రీ గంగానమ్మ పోతురాజు స్వామి ఆలయంలో అమ్మవారి విగ్రహం, బౌద్ధుల కాలం నాటి ప్రాచీన శాసన సహిత పోతురాజు శిల ప్రతిష్ఠ ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే రమేష్ బాబు ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రతిష్ఠా మహోత్సవంలో భాగస్వాములు అయ్యారు. ఆలయ పునర్ నిర్మాణ కమిటీ పెద్దలు, సాయిబాబా ఆలయ వ్యవస్థాపకులు, జిల్లా రవాణ శాఖ విశ్రాంత అధికారి నాదెళ్ల శివరామకృష్ణ, పురిటిగడ్డ జెడ్పీ హైస్కూల్ ప్లస్ చరిత్ర అధ్యాపకురాలు ఓలేటి ఉమా సరస్వతి ఆలయంలో పునః ప్రతిష్ఠితమైన శాసన సహిత ప్రాచీన పోతురాజు శిల చారిత్రక వైభవాన్ని వివరించారు. గ్రామ పెద్దలు, భక్తులు దర్శించుకున్నారు.

అగ్ని ప్రమాద బాధితునికి సాయం

వేములపల్లి (ఘంటసాల): అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయిన బాధితులకు అండగా ఉంటామని ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు అన్నారు. ఘంటసాల మండలం వేములపల్లి ఎస్సీ కాలనీలో గత గురువారం జరిగిన అగ్ని ప్రమాదంలో మునిపల్లి ఏడుకొండలు ఒంటి నిట్టాడి ఇల్లు పూర్తిగా కాలిపోవడంతో సర్వం కోల్పోయి కట్టుబట్టలతో మిగిలారు. సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు, గ్రామ వైఎస్సార్‌సీపీ నేత నల్లూరి సత్యం ఆధ్వర్యంలో శనివారం అగ్ని ప్రమాద బాధితులు ఏడుకొండలు కుటుంబ సభ్యులను పరామర్శించారు. వైఎస్సార్ సీపీ అండగా ఉంటుందని భరోసా కల్పించి సాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ఘంటసాల ఏఎంసీ చైర్మన్ వేమూరి వెంకట్రావు, జెడ్పీటీసీ తుమ్మల మురళీకృష్ణ, ప్రముఖులు పాటిబండ్ల నరేష్, సచివాలయాల మండల కన్వీనర్ వేమూరి ప్రవీణ్, స్థానిక నేతలు పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణ పనులు వేగవంతం చేయండి

కోడూరు: కోడూరు–అవనిగడ్డ ప్రధాన రహదారి నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు సూచించారు. రూ.16.80 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న నూతన రహదారి నిర్మాణ పనులను శనివారం రమేష్‌బాబు పరిశీలించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఇచ్చిన మాటను నెరవేరుస్తూ కోడూరు రహదారికి ప్రత్యేక నిధులు మంజూరు చేశారని రమేష్ బాబు తెలిపారు. గత టీడీపీ పాలకులు వేసిన రహదారి నెల రోజులకే ధ్వంసమవ్వడంతో అప్పటి నుంచి ప్రజలు రహదారిపై ప్రయాణించేందుకు తీవ్ర ఇబ్బందులు పడ్డారని, వీటిని దృష్టిలో ఉంచుకొని నిర్మాణ పనుల్లో పూర్తిస్థాయిలో నాణ్యత పాటిస్తున్నట్లు చెప్పారు. అవనిగడ్డ సభలో జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన అన్ని హామీలను పూర్తిస్థాయిలో అమలు చేస్తున్నామని, వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో దివిసీమను దివ్యసీమగా తీర్చిదిద్దామని రమేష్‌బాబు స్పష్టం చేశారు. ప్రజలకు సంక్షేమం, అభివృద్ధిని సమన్యాయంగా అందించామని, తమ పాలనపై ప్రజానీకం సంతృప్తికరంగా ఉన్నారని ధీమా వ్యక్తం చేశారు. రాబోయే ఎన్నికల్లో తమ పార్టీ మళ్లీ అధికారంలో వస్తుందని రమేష్‌బాబు స్పష్టం చేశారు.

కార్మికులంతా ఏకమై కిట్టును గెలిపించుకోవాలి

మచిలీపట్నంటౌన్: రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ మచిలీపట్నం నియోజకవర్గ అభ్యర్థి పేర్ని కృష్ణమూర్తి (కిట్టు)ను కార్మికులంతా ఏకమై గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని వైఎస్సార్ టీయూసీ నియోజకవర్గ కార్యవర్గం తీర్మానించింది. స్థానిక గాదెల్లి కల్యాణ మండపం వద్ద శనివారం కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు రంగాలకు చెందిన నాయకులు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ అభ్యర్థి పేర్ని కిట్టును సమష్టిగా గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో అన్ని రకాల కార్మికులకు ఉపాధి అవకాశాలు మెరుగుపడ్డాయన్నారు. సొంత వాహనం ఉన్న డ్రైవర్లకు వాహనమిత్ర ద్వారా సాయం చేశారని తెలిపారు. పలు చేతివృత్తుల వారికి ఆర్థిక సాయం అందించారన్నారు. కార్మిక వర్గం మేలు పొందేందుకు మరోసారి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అర్బన్ బ్యాంక్ మాజీ చైర్మన్ బొర్రా విఠల్, వైఎస్సార్ టీయూసీ నియోజకవర్గ అధ్యక్షుడు ఎగ్గోని గాంధీ, సంఘ నాయకులు బేతపూడి రవి, చుక్కా రవి, మద్దెల పాండురంగారావు, తప్పెట రాజు, దుర్గాప్రసాద్, మంగారావు, మైఖేల్ తదితరులు ఉన్నారు.

మూడు చెక్‌పోస్ట్‌ల ఏర్పాటు

నాగాయలంక: మండలంలో అక్రమంగా ఇసుక, మట్టి, బుసక రవాణ నిరోధించే క్రమంలో బందరు ఆర్డీవో ఎం.వాణి ఆదేశాల మేరకు నాగాయలంక ప్రాంతంలో మూడు చెక్ పోస్టులు ఏర్పాటు చేసినట్లు పి.శ్రీనివాసరావు శనివారం తెలిపారు. మండలంలోని రేమాలవారిపాలెం వంతెన సెంటర్, మర్రిపాలెం, వక్కపట్లవారిపాలెం వంతెన సెంటర్లలో రేయింబవళ్లు నిఘా పెట్టినట్లు ఆయన చెప్పారు. చెక్‌పోస్టులలో వీఆర్ఓ, వీఆర్ఏ లను విధుల్లో ఉంటారని పేర్కొన్నారు.